ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
గురువారం 21 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

## వాళ్లది గడీల పాలన
# మాది ప్రజాపాలన

గత పాలకులు గడీల్లో కూర్చొని పాలించారు
తాము ప్రజల వద్దకే పాలన..
ఇచ్చిన హామీ మేరకు టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశాం
నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తున్నాం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గత పాలకులు గడీల్లో కూర్చొని పాలన చేస్తే తాము మాత్రం.. ప్రజల్లో ఉండి పాలన చేస్తున్నా మన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని.. వారే మా ఎజెండా అన్నారు.



హైదరాబాద్ : 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రూప్ 1 కోసం ఎన్నాళ్లు గానో ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కోసం పరీక్ష పెట్టామన్నారు. తిరకాసు పెట్టి పరీక్షలు జరగనీయకుండా బీఆర్ఎస్ కుటిల ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. గత పాలకులు గడీల్లో కూర్చోని పాలన చేస్తే తాము మాత్రం.. ప్రజల్లో ఉండి పాలన చేస్తున్నా మన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని.. వారే మా ఎజెండా అన్నారు. గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేస్తామని చెప్పామని అందుకు తగ్గట్టుగానే రాగానే కమిషన్ను ప్రక్షాళన చేశామన్నారు. 55 ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన పత్రాలను కూడా అందించామన్నారు. కమిషన్లో పదేళ్లు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. గాలికొదిలేస్తే మేం వచ్చిన ఏడెనిమిది నెలల్లోనే గ్రూప్ 1 పరీక్ష సక్రమంగా నిర్వహించామన్నారు. నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పించామన్నారు. కమిషన్ క్యాలెండర్ను కూడా ప్రకటించామన్నారు. పరీక్ష నిర్వహించకుండా ఏదో రకంగా తిరకాసు పెట్టి ఉద్యోగాలు రాకుండా చేయడానికి అనేక కుటిల ప్రయత్నాలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్నా కూడా వాటిని తట్టుకుని నిలబడి నిరుద్యోగ యువతి యువకుల కోసం పరీక్షలు నిర్వహించామన్నారు.

# 2500 మంది ప్రతినిధులు రాక

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
శిల్పారామంలో నాలుగు రోజులపాటు లోక్ మంథాన్



హైదరాబాద్ : శిల్పారామంలో నాలుగురోజులపాటు జరుగనున్న లోక్ మంథన్ కార్యక్రమానికి 2500 మంది దేశ, విదేశీ అతిథులు హాజరవుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. కుటుంబ వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణపై చర్చ జరుగుతుందని అన్నారు. జనపద కళాకారులు, సంగీత కళాకారులు ఇంకా అనేక మంది ఇతర రాష్ట్రాల నుంచి రాబోతున్నారని తెలిపారు.

# సనాతన ధర్మం గొప్పది

మన సంస్కృతిని కాపాడుకోవాలి..
అది మన బాధ్యత
ఇప్పుడంతా జింగిరిబింగిరి సంగీతమే
దానికి కారణం మన భాష మరువడమే
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
లోక్ మంథన్ స్టాల్స్ ను ప్రారంభించిన వెంకయ్య, మంత్రి జూపల్లి

నేటి నుంచి ఈనెల 24 వరకు లోక్ మంథన్ 2024 నిర్వహిస్తున్నారు. ఇందుకు హైదరాబాద్ శిల్పారామం వేదికైంది. పలు ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు , మంత్రి జూపల్లి .. స్టాల్స్ ను ప్రారంభించారు.
రేపు శిల్పారామంలో లోక్ మంథన్ ను ప్రారంభించనున్నారు రాష్ట్రపతి ముర్ము.

హైదరాబాద్ : భారతీయ సనాతన ధర్మం ఎంతో గొప్పదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మన సంస్కృతిని భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. హైదరాబాద్ లో ప్రారంభించిన లోక్ మంథన్ ఇందుకు దోహదపడుతుందన్నారు. ఇప్పుడంతా జింగిరిబింగిరమే తప్ప.. వినసొంపైన సంగీతం రావడంలేదన్నారు. ఇప్పటికి అప్పటికి సంగీతం ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. సాహిత్యం, వాయిద్యం ఉండేదన్నారు. ఇప్పుడు సంగీతం సాహిత్యం పోయిందన్నారు. సౌండు బ్యాండ్ చెవులకు ఇబ్బందిగా మారిందన్నారు. ఏం సంగీతమో.. జింగిరిబింగిరి సంగీతమన్నారు.. ఇప్పుడు కొత్తగా పాటలు వినిపిస్తున్నారు. దానికి కారణం మన భాషను మర్చిపోవడన్నారు. సంస్కృతిని మర్చిపోవడని అన్నారు. ముందు మన వేషధారణ మర్చిపోవడం అని తెలిపారు. మన సంప్రదాయాలకు ఆచారాలు పాటించాల్సిన ఆవశ్యకతను తెలిపారు. భారతీయ సనాతన ధర్మం ఎంతో ఉన్నతమైందన్నారు.



## జాతీయ అధ్యక్షుడి ఎన్నికపై
# బీజేపీ ఫోకస్

ముగిసిన మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు
ఎంపిక ప్రక్రియ ఇక వేగవంతం

రేసులో భూపేంద్ర యాదవ్, వినోద్ తావ్డే, దేవేంద్ర ఫడ్నవీస్, మరికొంత కీలక నేతలు
ప్రస్తుతం కేంద్ర కేబినెట్లో ఉన్న కిషన్ రెడ్డి?

హైదరాబాద్, న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికపై హైకమాండ్ ఫోకస్ పెట్టింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఎంపిక ప్రక్రియ వేగవంతం చేస్తోంది. రేపు కేంద్ర కార్యాలయంలో కీలక సమావేశం జరుగనుంది. జాతీయపదాదికారులు, రాష్ట్ర అధ్యక్షులు, పార్టీలోని కీలక ఆర్గనైజేషన్స్ ముఖ్యులు భేటీ అవుతారు. ఈరోజు ప్రత్యేకంగా ప్రధాన కార్యదర్శుల సమావేశం జరుగనుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కూడా హాజరుకాబోతున్నారు.



రేపు జరిగేటటువంటి సమావేశం కీలకం. గత లోక్ సభ సందర్భంగా నడ్డా పదవీ కాలం పూర్తయ్యింది. ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని పొడిగించారు. కొన్ని రాష్ట్రాల్లో సైతం ఉన్నటువంటి రాజకీయాల పరిస్థితుల నేపథ్యంలో ఆయన కొనసాగుతున్నారు. పార్టీలో ఉండేటటువంటి వారికి ఒకే పదవి ఉండాలని సిద్ధంగా పెట్టుకున్నారు. దానికనుగుణంగా పార్టీలో గానీ, ప్రభుత్వం లోని కొనసాగించాల్సి వస్తుంది. అందుకే ఈ ఎన్నిక ప్రక్రియ కీలకం కానుంది. ఎవరు పార్టీ పగ్గాలు చేపడుతున్నారు. జనవరి నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది.

### రేసులో ముందున్నారా?

మహారాష్ట్ర కు చెందిన భూపేంద్ర యాదవ్, వినోద్ తావ్డే, దేవేంద్ర ఫడ్నవీస్, మరికొంత కీలక నేతలతోపాటు ప్రస్తుతం కేంద్ర కేబినెట్ లో ఉన్న కిషన్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. వీరిలో ఎవరికైనా అవకాశం దక్కుతుందా? లేదా .. పార్టీ అన్ని రకాలుగా ఆలోచించి.. బాధ్యతలు అప్పగించనుంది.

# మంత్రి క్రిమినల్ చర్యలకు అర్హురాలు

సురేఖ వ్యాఖ్యల వల్ల సినీనటుడు నాగార్జున కుటుంబం మానసికంగా కృంగదీత.. ఆయన తరపున న్యాయవాది వాదనలు



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని సినీనటుడు నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. ఆయన వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. ఇందుకు సంబంధించిన కౌంటర్ను కొండా సురేఖ తరపు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది . వాదనల సందర్భంగా నాగార్జున తరపు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఈ పోస్టును కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు.




## సమంత, ప్రభాస్..
# టాప్ లేపారు!

మోస్ట్ పాపులర్ నటీనటుల జాబితా విడుదల
హీరోల జాబితాలో రెండోస్థానంలో విజయ్, మూడులో షారుక్ ఖాన్

ముంబై : ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ తాజాగా మోస్ట్ పాపులర్ నటీనటుల జాబితాను విడుదల చేయగా అక్టోబర్ నెలలో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన హీరోహీరోయిన్ల లిస్ట్ను తాజాగా ప్రకటించింది. హీరోయిన్స్ జాబితాలో సమంత టాప్ వన్లో నిలవగా.. హీరోల్లో ప్రభాస్ ఫస్ట ఉన్నారు. దీంతో రానున్న నెలల్లోనూ ప్రభాసే టాప్లో కొనసాగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఇక హీరోల జాబితాలో రెండులో కోలీవుడ్ హీరో విజయ్, మూడులో షారుక్ఖాన్ ఉన్నారు.

హీరోయిన్ల లిస్ట్లో గత నెలలో టాప్లో ఉన్న సమంత .. అక్టోబర్లోనూ అదే స్థానంలో ఉన్నారు. దీంతో వరుసగా రెండు నెలలపాటు ఆర్మాక్స్ మోస్ట్ పాపులర్ హీరోయిన్ల జాబితాలో టాప్ వన్లో ఉన్న సెలబ్రిటీగా రికార్డు సృష్టించారు. గత నెలలో 'సిటాడెల్ : హనీ బన్నీ' ప్రమోషన్స్లో బిజీగా ఉండడం.. వరుస ఇంటర్వ్యూలతో ఆ వెబ్ సిరీస్కు సంబంధించిన విశేషాలు పంచుకోవడంతో టాప్లో ఉన్న సామ్.. టాప్3లో నయనతార నిలిచారు. ఆర్మాక్స్లో టాప్ టెన్లో నిలిచిన నటీనటులు వీరే..



### హీరోయిన్లు

1. సమంత
2. అలియా భట్
3. నయనతార
4. దీపికా పదుకొనె
5. త్రిష
6. కాజల్ అగర్వాల్
7. శ్రద్ధా కపూర్
8. సాయి పల్లవి
9. రష్మిక
10. కత్రినా కైఫ్



### హీరోలు

1. ప్రభాస్
2. విజయ్
3. షారుక్ ఖాన్
4. ఎన్టీఆర్
5. అజిత్ కుమార్
6. అల్లు అర్జున్
7. మహేశ్ బాబు
8. సూర్య
9. రామ్‌చరణ్
10. సల్మాన్ ఖాన్